కథ

# కట్రాళ్ళు

డా. జనపాల శంకరయ్య
80747 27108

గంపకింది కోడిపుంజు కూత.. షేక్ ఖాశీం శెవుల దూరింది. నిద్ర లేశిండు. అరశే తులు రాసుకొని కండ్లారా జూసి.. ముఖం దుడుసుకుంట నేలమ్మకు సలాం జేసిండు.

మోత్కాకు సుట్ట జుట్టిండు. దాంట్లో పొగాకు నింపి నోట్లో పెట్టి జకమొక కొట్టిండు. సుట్ట ముట్టించిండు. రొండు – మూడు దమ్ములు ఘాటుగ బీల్సిండు. దిమాక్ తేజ్ అయింది.

తెల్లారె సుక్క వొడిసింది. పరుపు బండెక్కి తువ్వాల వరిసిండు. మోకాళ్లపై కూకుండి..

'అల్లాహ్ అక్బర్'.. అని నమాజు సదివిండు. ఆ సప్పుడే.. ఊరోళ్లకు తెల్లారిందని బండ గుర్తయ్యింది.

రొండు దిక్కుల గుట్టలు, ఓ దిక్కు గంగాళమోలె శెరువు. గుట్టల పొంట మాడితోటలు, వరిశేన్లు! దసరా, పీర్ల పండుగ.. ఏ పండుగైనా కలిసిమెలిసి, ఆపద సంపదలకు కలగూర గంపోలే ఆత్మీయతను పొదుగుకున్న పచ్చని పల్లెటూరు ఓబులాపూర్.

నలభై ఏండ్ల కింద బతుకుదెరువు కోసరం షేక్ ఖాశీం, నసీం తురక కాశి జంట గీ ఊర్లో అడుగు పెట్టింద్రు. కాశవోశి మోకాళ్ల దాక దోతి గట్టి, నెత్తికి ఎర్ర గీతల రుమాలు, నడుముకు తువ్వాల గుంజి కడుతడు ఖాశీం. పిల్లిగడ్డం, సన్నని మీసాలు, భుజం మీద పెద్ద సుత్తెతోని.. యుద్ధానికి పొయ్యే వీరునోలె కనిపిస్తడు.

నమాజు సప్పుడుతోని నిద్రలేసి, పాసి పనులు, వంట జేసుకుని, నిలువు గోసిపెట్టి నడుంగట్టి.. ఖాశీంకు ఆసరాగా కంకర్రాళ్లు, కట్రాళ్లు ఊడేస్తుంటది నసీంబీ. గుట్ట కింది గుడిసెల.. పిట్టలోలె గూడి ఉంటరు. ఈళ్లకు ముగ్గురు మొగోళ్లు, ఇద్దరు ఆడోళ్లు సంతానం. కర్మ గాలి గోరి ఒక్కడే మంచిగున్నడు. గోర్బీ, మదర్బీ, కలీం, సలీం.. ఈ నల్గురు పుట్టుకతోనే గుడ్డోళ్లు! ఏ జన్మల పాపమో!

'నోరోటి అంటే.. నొసలోటి తలుస్తది'..

ఊరిబడి శ్రీవాణి పంతులమ్మ, మల్లారెడ్డి పంతులయ్య, సిరిసిల్ల శంకరం పంతులయ్య.. ఖాసీం కొడుకులు కలీం, సలీంను కరీంనగర్ దోల్కవొయ్యి, అక్కడి గుడ్డోళ్ల బళ్లె జాయిన్ చేసింద్రు. ఆడ సదువు, కూడు, గుడ్డ సర్కారుదే. ఆళ్ల మంచి శెడ్డలన్నీ దేవుళ్లోలె ఆళ్లే అరుసుకుంటుంద్రు. ఆళ్లకు అల్లా తోడుండాడు. ఇంగ ఆడి పొల్లగాల్ల బతుకు అన్యాయమైందని బాధవడుతుంటడు ఖాసీం.

* * *

''నసీం బీ! దేర్ హోగయా.. జల్దీ ఖానా దేవోజీ!'' అని నెమ్మదిగ అడిగిండు ఖాశీం.

కంచు గిన్నెల సల్ల గట్టుక కలిపి ఇస్తూ..

''లేవోజీ!'' అని పానంగ ఇచ్చింది నసీంబీ.

గుట్ట గుట్ట రొండు ముద్దలు మింగి.. సుత్తె సామాను సదురుకుండు ఖాశీం.

గుట్ట దిక్కు నడుసుకుంట వోయిండు.

'పరుపు బండమీద శింతమొద్దుకు అగ్గితో కాలువు. వేడికి బండ పగిలి సల్పలు కంకర వస్తది' అంటూ గుట్ట ఎక్కిండు.

పెద్ద గుండ్లకు తొళ్లు గొట్టుకుంట శీల వెట్టి గొట్టంగ దోస కాయలోలె పగులుతుంటే.. యుద్ధంల గెలిచినంత సంబురంతో మొఖం మీద చిరునవ్వు.

పెద్ద సుత్తెతో తొలిలో శీల బెట్టి గట్టిగా బాదిండు. గురి తప్పింది చెంగన ఎగిరి.. శీల మొల బువ్వకాలు పిక్కకు గుచ్చింది.

''యా అల్లాహ్!'' అంటూ మొదలు నరికిన శెట్టు లెక్క నేల గూలిండు ఖాశీం.

''నసీంబీ! నసీంబీ!'' అంటూ గట్టిగ కీకేసిండు.

సల్లగటుక తాగుతున్న నసీంబీకి ఖాశీం పిలుపు శెవుల వడ్డది.

గంతే! దిగ్గున లేశింది. ఉరుక్కుంట గుట్ట ఎక్కుతుంటే.. కాలుజారి బోర్ల బొక్కల వడ్డది. మోకాళ్లు కొట్టుకుపోయినా.. మల్ల లేసి ఎగపోసుకుంట ఖాశీం దగ్గ



'నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2022'లో రూ.5 వేల బహుమతి పొందిన కథ.